క్లుప్తంగా

ఏజీపీకి ఎమ్మెల్యే అభినందన



ఏజీపీకి స్వీట్ తినిపిస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాల: జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీ నూతనంగా నియామకమైన భోగ ఓంప్రకాశ్‌ను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆయన నివాసంలో కలుసుకోగా ఆయనను అభినందించారు. ఆయన వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్‌రావు, శ్రీపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ రైతు దంపతులకు సన్మానం



దంపతులను సన్మానిస్తున్న దావ వసంత

సారంగాపూర్: మండలంలోని పెంబట్ల గ్రామానికి చెందిన బండారి వెంకటేష్–విజయ దంపతులు ఇటీవల పుడమిపుత్ర అవార్డు పొందగా, సోమవారం జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సన్మానించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు వొద్నాల రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తేలు రాజు తదితరులు ఉన్నారు.

లాడ్జీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్సై

ధర్మపురి: పట్టణంలోని లాడ్జీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై ఉదయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని పలు లాడ్జీలను సోమవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. లాడ్జీల్లో ఉన్నటువంటి రికార్డులను పరిశీలించారు. లాడ్జీకి వచ్చిన ప్రతి ఒక్కరి నుండి ఆధార్ కార్డులు తీసుకోవాలని, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యజమానులకు సూచించారు.

భయం లేకుంటేనే భవిష్యత్‌కు భరోసా



మాట్లాడుతున్న సపోర్ట్ పర్సన్ ప్రతిభ

జగిత్యాల: మహిళలు, విద్యార్థులు, యువతులకు భయం లేకుంటేనే భవిష్యత్‌కు భరోసా ఉంటుందని భరోసా సపోర్ట్ పర్సన్ ప్రతిభ అన్నారు. సోమవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో యాంటి ఉమెన్ ట్రాఫికింగ్ టీం, షీటీం, భరోసా టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు ప్రేమ పేరిట ఆకర్షణకు లోనవుతే ఇబ్బందులకు గురవుతారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అలియా మక్సూద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో చైతన్యం నింపేందుకే కళాజాత



అవగాహన కల్పిస్తున్న ఎస్సై రవికిరణ్

పెగడపల్లి: విద్యార్థుల్లో చైతన్యం నింపడంతో పాటు వారితో మమేకం కావడానికే పోలీసుల కళాజాత నిర్వహిస్తున్నామని ఎస్సై రవికిరణ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం మూఢ నమ్మకాల నివారణ, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, మహిళలపై జరుగుతున్న అకృత్యాలు, 100 డయల్ తదితర అంశాలపై పాటలు, ట్రాఫిక్ రూల్స్, నూతన చట్టాలపై కళాజాత ప్రదర్శనతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని, మూఢ నమ్మకాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేష్, విద్యార్థినులు, టీచర్లు పాల్గొన్నారు.

శిథిలావస్థలో సబ్ సెంటర్లు

- అధ్వానంగా అర్పపల్లి, రేచపల్లి సబ్‌సెంటర్లు
- బీర్‌పూర్ మండలంలో ఒకే పశువైద్యశాల
- నూతన భవనాలకు రైతుల వినతి



రేచపల్లిలో శిథిలమై కూలిపోయిన భవనం

సారంగాపూర్: గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, కోళ్లకు వైద్య సేవలందించే పశువైద్య శాలల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని సబ్‌సెంటర్ల భవనాలు కూలిపోయాయి. బీర్‌పూర్ మండలంలో ఇన్‌చార్జి డాక్టర్‌తో నెట్టుకురావడం, సిబ్బంది కొరత, 17 గ్రామాలకు కనీసం సబ్‌సెంటర్ లేకపోవడంతో మూగజీవాలకు వైద్యం సరిగా అందడం లేదు.

సారంగాపూర్ లో ఒక పశువైద్య కేంద్రం

మండలంలో మొత్తం 18 గ్రామాలు ఉన్నాయి. ఇక్కడ 29,900 ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు ఉన్నాయి. వీటితో పాటు కోళ్లు అదనంగా రైతులు పెంచుకుంటున్నారు. సారంగాపూర్‌లో ఒక పశువైద్యశాల ఉంది. ఇక్కడ పశువైద్యాధికారితో పాటు, ఇతర సిబ్బంది దాదాపు సరిపోయేంత ఉన్నారు. ఈ పశువైద్యకేంద్రం పరిధిలో అర్పపల్లి, పెంబట్ల–కోనాపూర్, రేచపల్లి ఈ మూడు గ్రామాల్లో గతంలో సబ్‌సెంటర్లను ఏర్పాటు చేశారు. సబ్‌సెంటర్లకు సరిపోయేంత స్టాఫ్ ఉంది. కాని అర్పపల్లి, రేచపల్లి సబ్‌సెంటర్ల భవనాలు పూర్తిగా శిథిలమైపోవడంతో తాత్కాలిక భవనాల్లో నిర్వహిస్తున్నారు.అర్పపల్లి, రేచపల్లి సబ్‌సెంటర్ల కొత్త భవనాలకు రూ. 27 లక్షల చొప్పున నిధులు మంజూరైనా పనులు చేపట్టకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లాయి. సారంగాపూర్ మండలానికి ఒక లైవ్‌స్టాక్ అసిస్టెంట్, ఇద్దరు అటెండర్లు అవసరమున్నాయి.

బీర్‌పూర్‌లో ఇన్‌చార్జి అధికారే దిక్కు..

బీర్‌పూర్ మండలంలో మొత్తం 17 గ్రామాలు ఉన్నాయి.సారంగాపూర్ పశువైద్యాధికారి ఇన్‌చార్జీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒక వెటర్నరీ అసిస్టెంట్‌తో పాటు, ఒక రెగ్యులర్ అటెండర్ విధులు నిర్వహిస్తున్నారు. 17 గ్రామాలకు ఒకే పశువైద్యశాల ఉండడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. మంగేళతో పాటు, మరో గ్రామంలో సబ్‌సెంటర్లు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

నూతన భవనాలు నిర్మించాలి



అర్పపల్లి గ్రామ సబ్‌సెంటర్ భవనం పూర్తిగా కూలిపోయి ఏళ్లు కావొస్తోంది. ఇక్కడ కొత్తగా భవన నిర్మాణం చేపట్టాలి. ఇక్కడ గొర్రెలు, మేకలు, ఇతర ఆవులు, గేదెల పెంపకం ఎక్కువే.

– బేతి పూర్ణచందర్‌రెడ్డి, అర్పపల్లి

మంగేళలో ఏర్పాటు చేయాలి



బీర్‌పూర్ మండలం ఒక్క తుంగూర్‌లో పశువైద్యశాల ఉంది. మిగిలిన ఏ గ్రామంలో సబ్‌సెంటర్లు లేవు. మంగేళలో కొత్తగా సబ్‌సెంటర్ ఏర్పాటు చేస్తే మంగేళ, కండ్లపల్లి, కమ్మునూర్, తాళ్ళధర్మారం, చిత్రవేణిగూడెం, గొండుగూడెం, చెర్లపల్లి గ్రామాల రైతులకు సౌకర్యంగా ఉంటుంది.

– బల్మూరి లక్ష్మణ్‌రావు, మంగేళ

ప్రభుత్వ పరిశీలనలో ఉంది



అర్పపల్లి, రేచపల్లి గ్రామాల్లో సబ్‌సెంటర్లకు నూతన భవనాల నిర్మాణాల కోసం, కోనాపూర్–పెంబట్ల సబ్‌సెంటర్‌కు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాం. త్వరలో నిధులు మంజూరవుతాయి. సబ్‌సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉంది.

– డాక్టర్ సునీల్, మండల పశువైద్యాధికారి,సారంగాపూర్

సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



మార్కెట్‌లో సమస్యలు తెలుసుకుంటున్న విప్

ధర్మపురి: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలో సోమవారం అధికారులు, నాయకులతో కలిసి పర్యటించారు. సమీకృత మార్కెట్‌ను, గోదావరిలో కలుస్తున్న మురుగునీటి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గత పాలకుల హయాంలో కోట్లాది రూ.లతో నిర్మించిన వెజ్, నాన్ విజ్ మార్కెట్‌లో సరైన వసతులు లేక పోవడంతో ఆరుబయట విక్రయాలు జరుపుతున్నారని, త్వరలో రైతులకు అనుకూలంగా నిర్మిస్తామని తెలిపారు. గోదావరిలో కలుస్తున్న మురుగు నీటి సమస్య పరిష్కారానికి సీఎంకు విన్నవించినట్లు తెలిపారు. త్వరలో మాత శిశు ఆస్పత్రి ప్రారంభిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలను పారదర్శకంగా చేపట్టాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ గృహాలు అందేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, దేవస్థానం ఈవో శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు ఎస్ దినేష్, వేముల రాజు, చిలుముల లక్ష్మణ్, మొగిలి, సుముక్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ రికవరీ నోటీసులు ఉపసంహరించుకోవాలి



ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న సీసీలు

జగిత్యాలటౌన్: సెర్ప్‌లో పనిచేస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్ల(సీసీ)లకు ఇచ్చిన పెన్షన్ రికవరీ నోటీసులను ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు సోమవారం మంత్రి సీతక్కతో పాటు సెర్ప్ ఈవో, జిల్లా కలెక్టర్లకు లేఖలు రాశారు. గతంలో తాము పొందిన పెన్షన్ రికవరీ కోసం ప్రభుత్వం నోటీసులు జారిచేసిందని రికవరీ నుంచి మినహాయింపు కల్పించేలా సహకరించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన జీవన్‌రెడ్డి మంత్రి సీతక్కకు లేఖ రాశారు. పెన్షన్ రికవరీ నుంచి మినహాయింపు ఇవ్వాలని లేఖలో కోరారు.

అగ్నిప్రమాద బాధితుడికి పరామర్శ

జగిత్యాలరూరల్: అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందిన ఎడెల్లి మారుతి ఇల్లు ఆదివారం ప్రమాదవశాత్తు దగ్ధం కాగా, బాధిత కుటుంబ సభ్యులను సోమవారం జీవన్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ద్వారా బాధిత కుటుంబానికి ఇల్లు మంజూరయ్యేలా చూస్తానన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ గాజంగి నందయ్య, నాయకులు సాహిద్, శంకర్ ఉన్నారు.

సొంత స్థలాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లు



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ సుజాత

మెట్‌పల్లి: సొంత స్థలాలు ఉన్న పేదలు ఇళ్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ పథకం కింద ఆర్థికసాయం అందించడం జరుగుతోందని చైర్‌పర్సన్ రాణవేని సుజాత అన్నారు. పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో మాట్లాడారు. ఇందిరమ్మ అర్హుల ఎంపిక ప్రక్రియకు సంబంధించిన సర్వే పూర్తి కాగానే లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అనంతరం పలు వార్డుల్లో నెలకొన్న సమస్యలను కౌన్సిలర్లు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకరాగా, వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆమె అధికారులకు సూచించారు. అలాగే 15 అంశాలకు కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశంలో కమిషనర్ మోహన్, అధికారులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలను సందర్శించిన ఎస్సై



విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ఎస్సై

మల్యాల: మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల కళాశాలను సోమవారం ఎస్సై నరేశ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని వంట గది, వంట సామగ్రిని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్సై విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ మానస, అధ్యాపకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తులపై కేసు

జగిత్యాలక్రైం: జిల్లా కేంద్రంలో బాలాజీ థియేటర్ వద్ద ఆదివారం రాత్రి అడువాల కృష్ణపై దాడిచేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై గీత తెలిపారు. మల్యాలకు చెందిన అడువాల కృష్ణ ఆదివారం పని నిమిత్తం జగిత్యాలకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా బాలాజీ థియేటర్ వద్ద తన కారుకు ఓ మహిళ అడ్డు రావడంతో బ్రేక్ వేశాడు. మహిళ వెళ్లిపోయిన తర్వాత కృష్ణ వెళ్తుండగా జగిత్యాలకు చెందిన మద్దెల యశ్వంత్, అల్లకుంట విజయ్, రెడ్డిమల్ల స్నేహిత్ ద్విచక్ర వాహనంపై వెళ్లి కృష్ణ కారుకు అడ్డుపెట్టి కారు అద్దాలు పగులగొట్టి కృష్ణను తీవ్రంగా కొట్టారు. తలకు బలమైన గాయాలవడంతో స్థానికులు కృష్ణను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్సీ, విప్ పూజలు

జగిత్యాలటౌన్: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప ఆలయంలో ఇరువురు నేతలు స్వాములకు అన్న ప్రసాదం (భిక్ష) అందించారు.

మల్లన్నకు మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మొక్కులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండలో మల్లన్న స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా సోమవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎలేటి చిన్నారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, నాయకులు జేడి సుమన్, మామిడి సురేశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈత చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

కోరుట్లరూరల్: మండలంలోని చిన్నమెట్‌పల్లిలో ఈత చెట్లు నరికేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గౌడ సంఘ నాయకులు ఎక్సైజ్ ఎస్సై లక్ష్మణ్ కుమార్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈత చెట్లు నరికి వేతతో ఉపాధి కోల్పోతున్నామని, బాధ్యులపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బండి భూమయ్య,గౌడసంఘం నాయకుడు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

పీవీకి ఘన నివాళి



నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోరుట్ల రూరల్: మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. పట్టణంలోని జువ్వాడి భవన్‌లో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషన్, తిరుమల గంగాధర్, నాయకులు మచ్చ కవిత, కొంతం రాజం, సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అన్యమత ప్రచారంపై చర్యలు తీసుకోవాలి



నిరసన తెలుపుతున్న వీహెచ్‌పీ నేతలు

జగిత్యాలటౌన్: గొల్లపల్లి మండలం రాఘవపట్నంలో అన్యమత ప్రచారం చేస్తూ.. బలవంతపు మతమార్పిడులకు పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వీహెచ్‌పీ నాయకులు వేముల సంతోష్, జిట్టవేణి అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. అదనపు కలెక్టర్ గౌతంరెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ రాఘవపట్నంలో చర్చి మంజూరైనట్లు ప్రజాప్రతినిధుల పేర్లతో తప్పుడు ప్రొసీడింగ్స్ చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ, హిందూవాహిని నాయకులు గొల్ల శ్రీకాంత్, ముక్కెర అంజి, ముక్కెర నరేష్, పిట్టల భీం, గోపతి ఏంజిత్, జోగినిపెల్లి వెంకటేష్, కాసారపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం



రైతుల వేషధారణలో విద్యార్థులు

రాయికల్: మండలంలోని అల్లీపూర్‌లో రైతు దినోత్సవ వేడుకలు సోమవారం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్న రైతులను ఘనంగా సన్మానించారు. పట్టణంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు రైతుల వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రాజలింగం, ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్, పాఠశాల డైరెక్టర్లు లలిత, విద్యాన్వేష్, నాయకులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ



మెట్‌పల్లిరూరల్: మండల ఎంపీడీవోగా మహేశ్వర్ రెడ్డి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. మెట్‌పల్లి మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు.

మల్లాపూర్: మండల ఎంపీడీవోగా పాకాల శశికుమార్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో జగదీష్, సూపరింటెండెంట్ రజని, సిబ్బంది పాల్గొన్నారు.

- **అల్ఫోర్స్‌లో క్రిస్మస్ సంబరాలు**

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ పండగల ద్వారా సంతోషం వెల్లివిరుస్తుందని, ఏసుక్రీస్తు శాంతికి చిహ్నమన్నారు. వేడుకల్లో చిన్నారుల వేషాధారణలు ఆకట్టుకున్నాయి.

- **ఘనంగా అయ్యప్ప పడిపూజ**

కోరుట్ల: పట్టణంలోని గురుస్వామి సత్యారావు గృహంలో ఆదివారం రాత్రి అయ్యప్ప పడిపూజ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి పాలెపు రాము శర్మ, గురు స్వాములు, అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

- **విద్యార్థులకు ఐఐటీ పుస్తకాలు అందజేత**

కోరుట్ల రూరల్: మండలంలోని పైడిమడుగు ఉన్నత పాఠశాలలో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు కంప్లీట్ ఫౌండేషన్ ఫర్ ఐఐటీ–జీ, గ్రామర్ పుస్తకాలను చాంద్ పబ్లికేషన్ ఏరియా సేల్స్ మేనేజర్ బి. శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో హెచ్ఎం ఆనంద్‌కు అందజేశారు. పుస్తకాలు పంపిణీ చేసిన చాంద్ పబ్లికేషన్ వారిని హెచ్ఎంకు అభినందించారు.

- **ఘనంగా గణిత దినోత్సవం**

పెగడపల్లి: గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి నివాళి అర్పించారు. కేక్‌కట్ చేసి విద్యార్థులకు తీపి పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎంఈవో సులోచన, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- **యూటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక**

మెట్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సోమిడి చిన్న అంజయ్య, ఉపాధ్యక్షుడిగా లోకిని కృష్ణయ్య, ఉపాధ్యక్షురాలిగా జియ భారతి, ప్రధాన కార్యదర్శిగా తాడూరి యాదగిరి, కోశాధికారిగా రాజశేఖర్, కార్యదర్శులుగా బాస మంజుల, అజయ్, ప్రమీల, రాజేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు ఎన్నికల అధికారి అయిటి సుశీల తెలిపారు.

- **యాదవ సంఘం నూతన కార్యవర్గం ..**

గొల్లపల్లి: మండలంలోని వెనుగుమట్ల మల్లికార్జున యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జక్కుల రాజుమల్లు, ఉపాధ్యక్షుడిగా రాపాక రాజుమల్లు, కోశాధికారిగా జక్కుల మొండయ్య, డైరెక్టర్లుగా పూదరి స్వామి, జక్కుల కొమురయ్య, దాసరి శ్రీనివాస్, దాసరి తిరుపతి, సబ్బిన వేణి లింగయ్యను ఎన్నుకున్నారు.

- **ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ప్రారంభం**

ఇబ్రహీంపట్నం: మండలంలోని మూలరాంపూర్ ప్రాథమిక పాఠశాలలో గోధూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000, 2001 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ. 12వేల విలువ గల ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్‌ను వితరణగా అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరుగా వరి విత్తనాలు వేయడంపై అవగాహన

కథలాపూర్: మండలంలోని సిరికొండ గ్రామంలో రైతులకు నేరుగా వరి విత్తనాలు విత్తే పద్ధతిపై సోమవారం ఏవో యోగితా అవగాహన కల్పించారు. ఈ పద్ధతి వల్ల 10 రోజుల ముందే కోతకు వస్తుందన్నారు. నేరుగా వరి విత్తనాలు విత్తడం వల్ల ఎకరాకు 10 నుంచి 12 కిలోలు అవసరమవుతాయన్నారు. గ్రామంలో 30 ఎకరాల్లో రైతులు నేరుగా విత్తనాలు వేసినట్లు ఏవో యోగితా తెలిపారు.

- **సీఎంకు అల్లు అర్జున్ క్షమాపణ చెప్పాలి**

మెట్‌పల్లి: సీఎం రేవంత్‌రెడ్డి సినీ హీరో అల్లు అర్జున్ క్షమాపణలు చెప్పాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సోమవారం డిమాండ్ చేశారు. సీఎం తన ఇమేజ్‌ను దెబ్బతీసేలా మాట్లాడారని అర్జున్ అనడం తగదన్నారు. వెంటనే దీనిపై ఆయన క్షమాపణలు చెప్పాలన్నారు. అలాగే రేవతి కుటుంబానికి రూ.1 కోటి పరిహారం చెల్లించాలన్నారు.

- **బాధిత కుటుంబానికి ఆర్థికసాయం**

గొల్లపల్లి: మండలంలోని గంగాదేవిపల్లె గ్రామానికి చెందిన బోయపోతు కిష్టయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా, రాఘవపట్నం, గంగాదేవిపల్లె గ్రామాలతో పాటు, పలు గ్రామాలకు చెందిన ప్రజలు సోమవారం రూ.50,200 ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

- **పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి**

కోరుట్ల: పట్టణంలోని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు తిరుపతి నాయక్ అన్నారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కమిషనర్ బట్టు తిరుపతికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మడి రమేష్, దాసరి నర్సవ్వ, కండ్ల భారతి, వనిత, వాణి, జమున, లత, నీలవతి, వనజ, తదితరులు పాల్గొన్నారు.

- **డీఎస్పీకి సన్మానం**

మల్లాపూర్: మెట్‌పల్లి డీఎస్పీ అడ్లూరి రాములును సోమవారం మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, అడ్వకేట్ ఎర్ర రమేశ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

- **నేడు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

కోరుట్ల రూరల్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మంగళవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చెక్కులు పంపిణీ చేస్తారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది.

- **మల్లాపూర్‌లో నేడు ఎమ్మెల్యే పర్యటన**

మల్లాపూర్: మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే సంజయ్ పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కాటిపెల్లి సరోజన –ఆదిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండి లింగస్వామి తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని తెలిపారు.

- **నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత**

జగిత్యాలరూరల్: జగిత్యాల 132/33 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా విద్యానగర్, మోతె, చల్‌గల్, తాటిపల్లి, అంతర్గాం, సారంగాపూర్, లక్ష్మీదేవిపల్లి, రేచపల్లి, పొలాస సబ్‌స్టేషన్ల పరిధిలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎస్ఈ తెలిపారు.

- **బాధిత కుటుంబాలకు పరామర్శ**

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు వేంపల్లి, వెంకట్రావ్‌పేట, గొర్రెపల్లి గ్రామాల్లో ఇటీవల పలువురు మృతి చెందగా, బాధిత కుటుంబాలను సోమవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత, వైస్‌చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మిట్టపెల్లి జలపతిరెడ్డి, వేముల ఆనంద్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

- **క్షేత్రస్థాయి సందర్శనలో విద్యార్థులు**

రాయికల్: పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. కొయ్యడి మహిపాల్‌రెడ్డికి చెందిన పాడి కేంద్రాన్ని, మైతాపూర్‌లో పొలాలను సందర్శించి సేంద్రియ పద్ధతుల్లో పంట సాగు విధానాలు అడిగి తెలుసుకున్నారు. పాడిపంట నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ నిఖిల్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

- **కార్యకర్తలకు అండగా నిలుస్తాం**

మల్లాపూర్: కార్యకర్తలకు అండగా నిలుస్తామని బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంకట్రావ్‌పేటలో ఆర్థిక ఇబ్బందులతో బీజేపీ కార్యకర్త మిట్టపెల్లి జీవన్ ఆత్మహత్య చేసుకోగా, బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. కార్యకర్తల సంక్షేమం కోసం బీజేపీతో పాటు ఎంపీ అరవింద్ అండగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు లవంగ శివకుమార్, పట్టణ అధ్యక్షుడు రాజ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

- **విద్యార్థులకు అభినందన**

జగిత్యాల: ఇటీవల జరిగిన జిల్లాస్థాయి సీఎం కప్ పోటీల్లో ఓల్డ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు అఖిల్, శ్రీరాం, సినీ విభాగంలో అక్షిత్, బాక్సింగ్ విభాగంలో లోకేశ్, లాంగ్‌జంప్‌లో అక్షిత్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా హెచ్ఎం చంద్రకళ, పీడీ శ్రీనివాస్,ఆనందరావు, సూర్యప్రకాశ్, శ్రీనివాస్, సంజీవయ్య అభినందించారు.